## 5.3.8 నైన్... ఒన్... ఒన్... కథలో సంభాషణ శైలి :

ఒక అల్లారి పిల్లాడు, తన తల్లితో చేసిన సరదా సంభాషణ ఇది.

చింటూ : మమ్మీ.... అసూయ ఆంటీ నీకు ఫోను చేసింది.

వసుధ : "ఏమిట్రా ఆ వెధవ మాటలు? అసూయ ఆంటీ ఏమిటీ?"

చింటూ : ఆ ఆంటీ పేరులోని 'న' మైనస్ చేస్తేనే ఆ ఆంటీకి సరిగ్గా సరిపోతుందని డాడితో నువ్వు మొన్న చెప్పావ్‌గా! అందుకే అలా అన్నా. సోది ఆంటీ వాళ్ళందరితో కలిసి పదినిమిషాల్లో ఇక్కడకు వస్తున్నామని నీకు చెప్పమన్నారు.

వసుధ : 'సోది ఆంటీయా?"

చింటూ : సోది ఆంటీకి ఆ పేరు నేనే పెట్టాలే! ఎప్పుడూ ఏదో మాట్లాడుతూనే ఉంటారుగా! అందుకని!

వసుధ : పెద్దా చిన్నా లేకుండా ఏమిటా మాటలు? వెధవ్వేషాలేయకు; వాళ్ళ ముందు కూడా ఇలా నోరు జారి ఎప్పుడో నా పరువు తీసేట్లున్నావ్!

చింటూ : ఇప్పటికి రెండు సార్లు వెధవ అన్నావ! ఇక అన్నావంటే ఊరుకోను!

వసుధ : ఏం చేస్తావురా వూరుకోక?

చింటూ : ఏం చేస్తానా! నైన్... ఒన్... ఒన్...[9]

అమెరికాలో పిల్లలను దండించే తల్లిదండ్రులకు కఠిన శిక్ష అమలు చేస్తారు. పిల్లలను క్రూరమైన తల్లిదండ్రుల నుండి కాపాడాలనే ఉద్దేశంతో 911 హెల్ప్‌లైన్‌ను అందుబాటులో ఉంచుతారు. అది తెలిసిన ఆకతాయి పిల్లాడు. తమ తల్లిని ఈ సన్నివేశంలో బెదిరిస్తాడు.

## 5.3.9 అమ్మకోరిక కథలో సంభాషణ శైలి :

ఈ కథలోని ప్రారంభ సన్నివేశంలో అన్నాచెల్లెళ్ళ మధ్య జరిగిన సంభాషణ వారిద్దరి మధ్య ఉండే ఆప్యాయతానురాగాలను తెలియజేస్తుంది.

9. మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 9

శైలజ : "వదినా... నువ్వీరంగు చీరేగా కావాలనుకున్నావ్?"

సింధు : అవును... ఈరంగే... చీర చాలా బాగుంది! నీ సెలక్షన్‌కి తిరుగుండదు.

శైలజ : ఎందుకు శైలూ... డబ్బు ఇలా వేస్ట్ చేస్తావ్!

సింధు : వేస్ట్ ఏం ఉందీ... అవసరమయ్యే వస్తువేగా! కార్డ్‌లెస్ ఫోను పాడైందని, ఇంకొకటి తీసుకోవాలనుకున్నావు గదా, వచ్చే నెలలో పిల్లలవీ, వదినదీ పుట్టిన రోజులు వస్తాయిగా, బట్టలు నువ్వయినా కొంటావు కదా, అందుకని ముందుగా నేనే తెచ్చేసాను. చిన్న చిన్న కానుకలకే చూడు... పిల్లల మొహాలు ఎంత ఆనందంగా వెలిగిపోయాయో...!

శ్రీరామ్ : పిల్లలకి స్వీట్సు అవీ తేవటం సరే... కానీ ప్రతి సంవత్సరం ఇంత డబ్బు ఖర్చు పెట్టి అందరికీ తేవటం ఏమిటి చెప్పు...

శైలజ : ఏం నువ్వు మాత్రం కొనటం లేదా? నేనేం మాట్లాడకుండా ఆనందంగా తీసుకుంటాను కదా! పైగా నాకేం కావలసినా స్వతంత్రంగా అడుగుతాను కూడా!

శ్రీరామ్ : నేను అన్నని కాబట్టి నీకేమైనా ఇవ్వటం రివాజు.

శైలజ : నేను చెల్లెల్ని కాబట్టి నీకేమైనా ఇవ్వటం నాకూ ఇష్టంగా ఉంటుంది.[10]

## 5.3.10 గెలుపు నాది కథలో సంభాషణ శైలి :

బావామరదళ్ళ సరదా సంభాషణగా సాగింది ఈ సన్నివేశం.

గీత : "ఏయ్ బావా, ఏమిటా చూపు? ముందు చూపు మార్చు."

మాధవ్ : ఎలా చూస్తున్నానేం?

---

10. మనసున మల్లెలు కథా సంపుటి - గోగినేని మణి - పుట 41

గీత : మామూలుగా మాత్రం కాదు

మాధవ్ : మరి నువ్వు మామూలుగా వచ్చావా!

గీత : ఎలా వచ్చానేం

మాధవ్ : సురగంగ కెరటాల నురుగులే రూపు దాల్చి... అన్నట్లుగా వచ్చావు!

గీత : అబ్బో కవిత్వం కూడా వస్తోందే!

మాధవ్ : స్వంతం కాదులే. కొటేషన్!

గీతా, నిన్న మామయ్యతో నేను చెప్పిన విషయం నీకూ చెప్పే వుంటాను. నా ఇష్టం చెప్పాను. మరి నీసంగతేమిటి?[11]

## 5.3.11 ఆ చూపు కథలో సంభాషణ శైలి :

ఈ కథ ప్రారంభమంలో భార్యాభర్తల మధ్య సంభాషణ ఇలా సాగింది.

రాఘవరావు : "అబ్బాయి ఆఫీసు నుంచి వచ్చాడా?"

భ్రమరాంబ : వచ్చి ఒక గంటలో వస్తానని చెప్పి మళ్ళీ వెళ్ళాడు. ఎవరో స్నేహితుడిని పంపించటానికి స్టేషనుకి వెళ్తున్నానని అన్నాడు.

రాఘవరావు : ఎందుకలా ఆముదం తాగిన మొహం పెట్టుక్కూర్చున్నావ్

భ్రమరాంబ : జరిగిన అవమానానికి ఇలా కాక ఇంకెలా ఉంటాన్లెండి...

రాఘవరావు : అవమానమా...? ఏం జరిగిందేమిటి?

భ్రమరాంబ : ఏం ఉందీ...! మనం చేసుకున్న తెలివితక్కువ పనే ఇదంతా. చేసుకున్న వాళ్ళకి చేసుకున్నంత మహదేవా అన్నారు. చేతుల్లో ఉన్నది ముందుగా ధారపోసేసి ఆ తరువాత దయాధర్మం కోసం చేయి చాపితే... ఇదిగో ఇలాగే ఉంటుంది. కొడుకుల రాజ్యం పరరాజ్యం అని ఊరికే అన్నరా పెద్దలు.

---

11. మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 70

రాఘవరావు : అసలుసంగతి చెప్పకుండా ఆ తలాతోకా లేని మాటలేమిటి?

భ్రమరాంబ : నిన్న పొద్దున్న అబ్బాయిని పక్కింటి ధర్మారావుగారూ వాళ్ళతో మనిద్దరమూ మధుర, రామేశ్వరం యాత్రలకి వెళ్ళొస్తామని అడిగామా.. చేతిలో పైసా లేదు. ఇబ్బందిగా ఉంది. ఒక రెండు, మూడు నెలలు పోయాక వీలు చూసుకుని పంపిస్తాను అని అంటే ఏం చేస్తాం ప్రాప్తం లేదని ఊరుకున్నాం![12]

## 5.3.12 కానుక కథలో సంభాషణాశైలి :

ఈ కథ ప్రారంభంలో భార్యాభర్తల మధ్య జరిగే సంభాషణ పాఠకునికి కథ పట్ల ఆకర్షించేలా చేస్తుంది.

సీత : ఏమిటలా చూస్తున్నారు?

శరత్ : పెదవులపై చిరునవ్వుల పువ్వులు
కురులలో సిరిమల్లెల చిరునవ్వులు

సీత : పెదవులపై పువ్వులేమిటి... జడలో నవ్వులేమిటి? తారుమారుగా

శరత్ : నేనేదో ఆశువుగా భలే చెప్పానే అని మురిసిపోయా! అయితే బాగా లేదన్న మాట. ఈ రోజు నిన్ను చూస్తుంటే నండూరి వారి ఎంకి గుర్తుకొస్తోంది.

సీత : ఎంకి మీకెలా తెలుసు!?

శరత్ : అదేమిటలా అడుగుతున్నావ్! నాకనే ఏముందీ, చాలా మందికి తెలుసు!

సీత : చాలామందికి తెలుసా... దాని అందచందాలకి అంత పేరొచ్చేసిందా? కొంచెం ఎర్రగా, బుర్రగా ఉంటుందంతేగానీ, నా మొహంలో ఉన్న కళదానికి లేనే లేదని, నేనే అందంగా ఉంటానని మా ఊళ్ళో అందరూ అంటారు. వాళ్ళ అమ్మమ్మ మాత్రం తన

12. మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 87

మనవరాలి అందచందాల గురించి విని ఎక్కెడెక్కడి నుంచో సంబంధాలు వస్తున్నాయని గొప్పలు చెప్పుకుంటుంది. అందరితో పెళ్ళి చూపుల వరకూ వచ్చిన రెండు సంబంధాలు ఎందుకు కుదరలేదో మాత్రం ఎవరికీ చెప్పదు. వినేవాళ్ళున్నారు కదాని బడాయిలు చెప్పుకోవటమే గానీ....

శరత్ : ఎవరి గురించి మాట్లాడుతున్నావు?

సీత : ఎవరి గురించేమిటీ... మా వూరి ప్రెసిడెంటు గారు నండూరి రామబ్రహ్మం గారి మనవరాలు ఎంకి గురించే. వాళ్ళ అమ్మమ్మ పేరు వెంకమ్మ. అదే పెట్టారు గానీ ఈ మధ్య వెంకటలక్ష్మి అని మార్చారు. మా అందరికీ మొదటి నుండి అలవాటు గదా అందుకనే ఇప్పటికీ ఎంకీ అనే పిలుస్తాం. ఈ ఊరు నుంచి ఒక సంబంధం వచ్చింది గానీ కుదరలేదని చెప్పుకున్నారప్పుడు. అయితే అప్పుడు ఎంకిని చూసి వెళ్ళింది మీరు కాదు గదా...!

శరత్ : మొత్తానికి భలే గొప్ప దానివిలే! ఆ ఎంకి ఎవరో నాకు తెలియదుగానీ రేపు ఆఫీసు నుండి వచ్చేటప్పుడు నండూరి సుబ్బారావు గారు రాసిన ఎంకి పాటల పుస్తకం తెస్తాను. చదివితే ఎవరో నీకే తెలుస్తుంది.

సీత : ఎవరోతెలిసిన వాళ్ళ గురించి చెబుతున్నట్లుగా పుస్తకాల్లోని మనుషుల గురించి మాట్లాడతారని నాకేం తెలుసూ...![13]

ఈ సంభాషణలో సీత అమాయకత్వం చూసి సహృదయ పాఠకునికి నవ్వు పుట్టక మానదు.

## 5.3.13 మిత్రమా మన్నించు కథలో సంభాషణ శైలి :

హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న యువకులు మధ్య జరిగిన సంభాషణను ఈ సన్నివేశంలో కళ్ళకు కట్టినట్లు చూపారు రచయిత్రి.

.............................................................................................

13. మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 107,108

నరహరి : ఏంట్రా... అలా ఆముదం తాగిన మొహం పెట్టావ్, ఏమయింది?

నాగేంద్ర : ప్రతి బియ్యపు గింజ మీదా తినేవాడి పేరు రాసి పెట్టే వుంటుందట! అలాగే ఏరోజు ఏం అనుభవించాలో మన నుదిట మీద ముందే రాసి పెట్టి ఉంటుంది కాబోలు! లేకపోతే ఎప్పుడూ లేంది నేనివాళ ఆ పి.పి. గాడి రూమ్‌కెందుకెళ్ళాలీ...

శర్మ : గది గోడలు కంపించేటంత గట్టిగా అలా సీరియస్‌గా నిట్టూర్చే బదులు విషయం ఏమిటో వివరిస్తే సంతోషిస్తాం.

నాగేంద్ర : నేనిక్కడకు వస్తూ మధ్యలో పి.పి. గాడి రూమ్‌కెళ్ళా. వాడు యథాప్రకారం టేబుల్ ముందు కూర్చుని పుస్తకంలో తలదూర్చి రుబ్బేస్తున్నాడు. రెండు వందలుంటే సర్దుతావా? అనడిగా... జేబులో నుండి డబ్బు తీస్తూ 'బుక్స్ ఏమైనా కొనాలా... లేక మెస్ బిల్ కట్టటానికి తగ్గిందా అనడిగాడు. నేను సిన్సియర్‌గా నిజమే చెప్పా. మూడు నెలల నుండి లైనేస్తున్న అమ్మాయి ఈ రోజు తనని చూసి నవ్విందని కె.ఆర్.లాన్‌లో డిన్నరిస్తున్నాడు. వాడి దగ్గరున్నది సరిపోకపోతే అవసరానికుంటుందని నన్నూ ఓ అయిదొందలు తెమ్మన్నాడు. నా దగ్గిర మూడొందలే ఉన్నాయని నిన్నడిగా అన్నా. నా మాటలు పూర్తయి అవకముందే వాడు డబ్బు జేబులో పెట్టేసుకుని "సారీ... రా.. నా దగ్గిరా నా ఖర్చులకి సరిపడా మాత్రమే ఉన్నాయి. రేపు ఎప్పుడైనా నా అవసరానికి ఇబ్బంది పడాల్సి వస్తే, నీకు ముఖ్యమైన అవసరానికిచ్చాను గదా అనే సంతృప్తి కలగాలిగానీ, జల్సా చేయటానికిచ్చి నేనవసరంగా ఇబ్బంది పడుతున్నాననే చిరాకు కలగకూడదు అని చెప్పి ఇక మరో మాటలేదన్నట్లుగా పుస్తకంలో తలదూర్చేశాడు.

శర్మ : సరేలే... ఈ మాత్రం దానికే నా నువ్వంతలా విషాదాన్ని అభినయించేస్తున్నావ్?

ప్రకాశం : సర్‌లేరా... అంత ఫీలవ్వాల్సిన పనేం లేదులే! వాడూ మనకి ఏదొాకరోజు దొరక్కపోతాడా... మనం గట్టిగా ఒక కిక్ ఇవ్వక పోతామా! అయినా తెలిసీ వాడినెందుకురా అడిగావ్?

నాగేంద్ర : మొన్ననే గదా నేనూ, కె.ఆర్. నీ దగ్గర తీసుకున్నాం. అందుకని బి.ఎస్.నీ, కె.ఎస్.నీ అడిగా, నెలాఖరు కదా వాళ్ళ దగ్గిరా లేవు.[14]

## 5.3.14 అభిమాని కథలో సంభాషణా శైలి :

ప్రాణ స్నేహితులైన ఇద్దరి యువతీయువకుల మధ్య జరిగిన సరదా సంభాషణ ఇలా సాగింది.

రవిచంద్ర : రేఖా... రేఖా...

సురేఖ : ఏమిటా రేఖలు... ఐమీన్ కేకలు...!

రవిచంద్ర : ఆంటీ వాళ్ళంతా ఇందాక బయటకు వెళ్ళటం చూశాలే. మరి నువ్వెక్కడో పరధ్యానం పరదాల చాటున ఉంటుంటావుగా... అందుకని కొంచెం సౌండ్ పెంచా!

సురేఖ : ఎందకో ఆనందంగా ఉన్నట్లున్నావ్‌గా... సంగతేమిటి?

రవిచంద్ర : అవును మామూలు ఆనందం కాదు. మహదానందంగా ఉంది! నాకు సైతం ఓ అభిమాని!

సురేఖ : ఏమిటీ...! ఎప్పుడో మూడు నెలల క్రిందట పబ్లిష్ అయిన కథకి రెస్పాన్స్ ఇప్పుడొచ్చిందా...! ఎవరో ఆ ట్యూబ్‌లైట్ మహాశయుడు?

రవిచంద్ర : ట్యూబ్‌లైట్ అని ఎవరైనా అంటే, అది కాంప్లిమెంటుగానే అనుకోవాలని నా ఉద్దేశ్యం. లేటయితేనేం. బ్రైట్ కదా! అది ముఖ్యం! ఉత్తరం రాసింది అతను కాదు.. అందమైన చదువుకున్న పద్దెనిమిదేళ్ళ అమ్మాయి! పేరు కూడా అందమైందే... అపూర్వ!

సురేఖ : ఓహో... ఉత్తరంతో పాటూ ఫొటో, బయోడేటా కూడా వచ్చాయా?

---

14. మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 114, 115

రవిచంద్ర : ఉత్తరంలోని అందమైన అక్షరాలే అద్దాల్లు.... ఆ అమ్మాయి రూపురేఖల్ని చూపిస్తోంటే, ఫొటోతో పనేముందీ...! ఈ ఉత్తరం చదివి చూడు.. నీకే తెలుస్తుంది. ఆ అమ్మాయి భావాలు ఎంత ఆధునికమైనవో... మనసు ఎంత సున్నితమైందో...![15]

## 5.3.15 మొగలిపువ్వు కథలోని సంభాషణా శైలి :

ఒకే ఆఫీసులో పనిచేసే ఇద్దరి స్నేహితురాళ్ళ మధ్య జరిగిన సరదా సంభాషణ ఈ సన్నివేశం.

అనుపమ : వినూ...

వినుత : వినను. కాసేపుండి నీకు సాయం చేయమంటావ్... అంతేగా? ఆఫీస్ టైమయ్యాక బాస్ చెప్పినా సరే వినను. కావాలంటే రాజీనామా అయినా రాసిచ్చేస్తాగానీ!

అనుపమ : వెళ్ళటానికి అంత ఆరాటపడిపోతావ్? ఏం ఉంటుందే ఇంట్లో?

వినుత : ఏం ఉంటుందా? నేను వచ్చేసిన అరగంట తర్వాత కదా మా ఆయన ఆఫీసుకు బయలుదేరతాడు... ఆ కాసేపటిలో ఎన్నిసార్లు ఎందుకు తిరుగుతాడో తెలియదు గానీ బయట నుండి అర టన్ను మన్నయినా ఇంట్లోకి రవాణా చేస్తాడు! నేనిపుడు వెళ్ళి ఆ పాద దూళిని అర్జంటుగా తలమీద చల్లుకోవాలి! తెలిసిందా?

అనుపమ : అబ్బ! అంత కోపం దేనికే... గ్రామర్ మిస్టేక్ తల్లీ! పిల్లా జెల్లా లేరు, మీ ఆయన ఇంకో గంటకి గానీ రాడు. ఇంక ఇంటికి వెళ్ళటానికి అంత తొందరెందుకని అనడానికి బదులుగా ఏం ఉంటుందని అన్నావే.

వినుత : మా మహానుభావుడి సంగతి నీకు సరిగ్గా తెలియదు. గొప్ప ఆర్టిస్టులే. ఇల్లు మామూలుగా ఉంటే నచ్చదు. మోడ్రన్ ఆర్ట్‌లా గజిబిజిగా మార్చేస్తాడు! స్థానభ్రంశం చెందిన వస్తువులన్నీ తమ తమ సెలవులు

15. మనసున మల్లెలు కథా సంపుటి – గోగినేని మణి – పుట 121,122

చేరాలని నా కోసం ఎదురుచూస్తూ ఉంటాయి! ఇంకో సంగతి చెప్పనా? మా ఆయన తన బద్ధకానికి అనువుగా ఓ కొత్త సిద్ధాంతాన్ని కూడా కనిపెట్టాడు. వస్తువుల పట్ల అయినా సరే గిరి గీసి కూర్చోబెట్టే నియంతృత్వ ధోరణి కూడదట! ఇంట్లోని ఏ వస్తువుకైనా ఎక్కడికైనా వెళ్ళి ఎంతసేపైనా ఉండే స్వేచ్ఛనివ్వాలట! పైగా వాటి కోసం వెతుక్కోవటంలో మనకి బోలెడు కాలక్షేపమే కాకుండా, అవి కనబడగానే గొప్ప రిలీఫ్‌తో పాటు, ఆనందమూ కలుగుతుందట!

అనుపమ : చాలా బావుందే! నా ఓటు మీ వారి సిద్ధాంతానికే! మీ ఆయన అంత కష్టపడి కళాఖండంలా తీర్చిదిద్దిన ఇంటిని దుర్మార్గురాలిలా యథాప్రకారం మార్చెయ్యటానికి నీకంత ఆత్రం దేనికి?

వినుత : ఎందుకంటే అలాంటి ఇంట్లో అరగంట వున్నా నాకు పిచ్చెక్కుతుంది కాబట్టి! తనయితే నిక్షేపంగా ఉండగలడు ఎన్నాళ్ళయినా సరే![16]

## 5.3.16 చుక్కమ్మ కథలోని సంభాషణ శైలి :

పల్లెటూరి అలూమగల (భార్యభర్తల) సరదా సంభాషణను ఈ సన్నివేశంలో చక్కగా చిత్రించారు రచయిత్రి.

గంగ : ఏటింకా నెగనేదా... ఇవతలిన్ని పనులెట్టుకుని ఇంత మొద్దు నిద్దరేటే..

నూకరాజు : నీ పేరు గయ్యాళి గంగమ్మని జనాలు మరసిపోతారేమోనని నీకు బయమేటే... ఊరంతా ఇనబడేట్టు అరుస్తావ్!

గంగ : ఈ ఎకసెక్కాలకేం గానీ అటెల్లి సూడు... మీ చుక్కమ్మ ఊరంతా నోరు జేసి మొగుడి మీద ఎలా రంకెలేస్తుందో... గయ్యాళి గొంతులు ఎవురిదో అరదమవుతాది.

నూకరాజు : ఏటీ... చుక్కమ్మ బీముడితో గొడవ పడతాందా ఏటయిందే...?

గంగ : ఏమో, నాకేటెరుక, ఓటల్లో పాలుబోసి వస్తంటే చుక్కమ్మ గొంతు

16. మొగలి పువ్వు కథా సంపుటి – గోగినేని మణి – పుట 13,14

సైరన్‌లా ఇనిపిస్తుంది. ఇరుగూ పొరుగూ చేరి సోద్దెం సూత్తన్నారు. నేనటు పోలేదు.[17]

## 5.3.17 తెలివి తేటలు కథలో సంభాషణ శైలి :

ఈ కథలో భార్యాభర్తల మధ్య సంభాషణ చాలా చమత్కారంగా సాగింది.

చలపతి : చూడు, ఎంతమంది ఆడవాళ్ళు ఎన్ని ప్రోగ్రాముల్లో పాల్గొంటున్నారో! నీకు ఏ తెలివితేటలూ లేవు. కనీసం వంటలు చేస్తూ అయినా టీ.వి.లో కనిపించవచ్చుగా?

ప్రతిమ : కొత్త రకాల వంటలు చాలానే చేయగలను. కాకపోతే కావలసినవన్నీ మీరు తేలేరని సంశయిస్తున్నానంతే.

చలపతి : ఆ మాత్రం నేనెందుకు తెలేనోయ్.

ప్రతిమ : వచ్చేవారం ఓ చానల్ వాళ్ళు నేను చేసే కాకరకాయ పాయసాన్ని షూటింగ్ చేస్తామని అంగీకరించారు. కావల్సినవి లిస్టు రాసుకోండి.

చలపతి : చెప్పు

ప్రతిమ : వంటకానికి కావలసినవి ఇంట్లోనే ఉన్నాయి. నాకు కావలసినవి తెస్తే చాలు. మేకప్ సామగ్రితో పాటు లేటెస్ట్ ఎంబ్రాయిడరీ జార్జెట్ చీర, మంచి ముత్యాలహారం, మ్యాచింగ్ కమ్మలు, నాలుగు జతల బంగారు గాజులలో మామూలు గాజులు పదహారు జతలు.

చలపతి : నేను తెలివితక్కువగా నోరు జారాను. నీ తెలివితేటలు అమోఘం.[18]

## 5.3.18 కీడించి కథలో సంభాషణా శైలి :

అక్క కూతురికి కాబోయే అత్తారింటి విషయాలు తెలుసుకుని వచ్చిన పిన్ని, అక్క కూతురితో అక్కడి విషయాల గూర్చి ఆందోళన పడుతూ చెబుతున్న సందర్భంలోని ఇద్దరి మధ్య జరిగిన ఆసక్తికర సంభాషణ.

17. మొగలి పువ్వు కథా సంపుటి – గోగినేని మణి – పుట 33

18. మొగలి పువ్వు కథా సంపుటి – గోగినేని మణి – పుట 101

స్వర్ణ : నువ్వెప్పుడు వచ్చావ్ పిన్నీ?

కామేశ్వరి : నేనొచ్చి ఒక గంట అయిందిలే

స్వర్ణ : ఏంటే, అందరూ అదోలా ఉన్నారు?

కామేశ్వరి : నేను మోసుకొచ్చిన వార్త అలాంటిది... అందరి మనసులు పాడయ్యాయి.

స్వర్ణ : ఊళ్ళో ఎవరికైనా బా..గా.. లేదా?

కామేశ్వరి : అందరూ నిక్షే...పం...గానే ఉన్నారు. మొన్నీ మధ్య మా పక్కింట్లో ఉండే రామాయమ్మ వాళ్ళ బంధువులింటికి వెళ్ళొచ్చిందిలే. నీక్కాబోయే అత్తారి ఊరే అంది. రామాయమ్మ బంధువులికీ మీ అత్తగారు వాళ్ళకీ బీరకాయ పీచు చుట్టరికం ఉందట. ఈవిడా ఆ బంధువులతో కలిసి ఒక రోజు మీ అత్తగారింటికీ వెళ్ళొచ్చింది. ఆవిడ చెప్పిన సంగతులు విన్నాక నాకు మతిపోయిందనుకో. రెండేళ్ళ పాటు మంచి సంబంధం కోసం వెతికి వెతికి చివరకు ఇలాంటి గోతిలో పడ్డామేమిటా అని.

స్వర్ణ : నాన్న వాకబు చేస్తే కుమార్ గురించీ వాళ్ళ కుటుంబం గురించీ అందరూ చాలా మంచిగా చెప్పారు కదా!

కామేశ్వరి : కొందరు అలాగే చెబుతారు... మనదేం పోయిందని ఏవో ఒకటి చెప్పేసి చేతులు దులిపేసుకుంటారు. ఏదైనా నష్టం జరిగితే మనకేగానీ వాళ్ళకి పోయేదేం ఉండదుగా.

స్వర్ణ : అసలు సంగతేమిటో చెప్పు పిన్నీ

కామేశ్వరి : అయ్యో చెప్పకుండా ఎలా ఉంటానే... నేను పనిగట్టుకుని వచ్చినందుకేగా మనకేదైనా పిండివంట తినాలనిపిస్తే వండుకోవటానికి బద్ధకిస్తాంగానీ, నూనె, పిండి అయిపోతాదేమోనని అలాంటి చిన్న ఖర్చుల గురించి ఆలోచించం కదా. కానీ మీ అత్త గారింట్లో మాత్రం ఆలోచిస్తారు... అంత పిసినారులన్న మాట.[19]

---

19. మొగలి పువ్వు కథా సంపుటి – గోగినేని మణి – పుట 102, 103

## 5.3.19 స్నేహం కథలో సంభాషణా శైలి :

ఈ కథ అన్నదమ్ముల మధ్య జరిగిన సంభాషణగా ప్రారంభమౌతుంది.

మాధవరావు : దోస్తీని మించింది లేదు లోకాన.... అది రత్నాలకన్నా మిన్న తూకాన... మిత్రుడే కావాలి సుఖమున శోకాన... అన్నారు విన్నావా.

రాఘవేంద్ర : కొటేషను బాగుంది ఇపుడెందుకు చెప్పావో కూడా అర్థమైంది. అయితే అన్నయ్య, మన అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందంటావా లేదా? ఆ మధ్యనే స్నేహితుడు రామ్మూర్తి అవసరానికి నీ దగ్గర లేకపోయినా ఎవరి దగ్గర్నుంచో అప్పు తెచ్చి మరీ సాయం చేసిన అతని పరిస్థితి బాగానే ఉంది, ఆర్థికంగా తగిలిన దెబ్బ నుంచి కోలుకోవటానికి నీకు మాత్రం ఏళ్ళు పట్టింది. అప్పుడు అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం మేలనుకుని నువ్వు ముందే ఊరుకుంటే సరిపోయేదిగా!

మాధవరావు : రాఘవా ఇది చెప్పు... నేను ఇబ్బందుల్లో ఉంటే నాస్నేహితులెవరైనా సహాయం చేయొచ్చంటావా... ఆది నిష్ఠూరం మేలని ఊరుకోవాలా...?

రాఘవేంద్ర : అదేంటన్నయ్యా అలా మాట్లాడుతావ్. ఆ రామ్మూర్తి మోసం చేశాడని విషయం చెప్పి తప్పించుకునే వీలున్నా అలా చేయకుండా బాధ్యతగా అప్పు తీర్చావ్. అలాంటి నీకు సాయం చేయాలంటే ఎవరైనా సందేహించాల్సిన పనేమిటి? అందర్నీ ఒకే గాటున కట్టియ్యేలేం కదా! మనిషికీ మనిషికీ ప్రత్యకమైన విలువలుంటాయి.

మాధవరావు : అదే కదా నేనూ అంటున్నాను – అందర్నీ ఒకేలా అనుకోకూడదని. ఆ రామ్మూర్తి స్వప్రయోజనం కోసం స్నేహాన్ని కాదనుకున్నాడు గానీ స్నేహం కోసం ఏమైనా చేసే వాళ్ళూ ఉంటారు. నేనైతే స్నేహితుల అవసరానికి సహాయం చేసి నష్టపోయిన పరిస్థితి కంటే ఏమీ చేయలేకపోతేనే ఎక్కువ బాధపడతాను.

రాఘవేంద్ర : ఏమిటో తలకు మించిన బరువెత్తుకోకూడదని నీకర్థం కావడం లేదు.[20]

పై సంభాషణలో సోదరుడు స్నేహాన్ని నమ్మి మోసపోతున్నాడని రాఘవరావులో ఆందోళన కన్పిస్తుంది. స్నేహం కోసం మోసపోయినా పర్వాలేదనే మాధవరావు ఉన్నత వ్యక్తిత్వం కన్పిస్తుంది.

## 5.3.20 విమల - ఆనందరావు కథలో సంభాషణా శైలి :

ఈ కథ ఆద్యంతం భార్యభర్తల సంభాషణగానే సాగింది.

ఆనందరావు : ఏమిటి రాజ్యాలు కోల్పోయిన మహారాణిలా అలా ఉన్నావేం?

విమల : మీ వల్లే...

ఆనందరావు : నేను... నేనేం చేశాము?

విమల : మొత్తం... మొత్తం మీరే చేశారు.

ఆనందరావు : ఏం చేశానో చెప్పరాదూ?

విమల : ఒకటా... రెండా... అన్యాయాలు ఎన్నని చెప్పను?

ఆనందరావు : ఉదాహరణకి ఒకటి చాల్లే... చెప్పు తల్లే

విమల : సీరియస్‌గా సాగే మాటల్లో నవ్వులాటకు చోటు లేదు

ఆనందరావు : అయితే కొట్లాడుకోవాలా? పెరట్లో నుండి రెండు కర్రలు పట్టుకురానా? అది సరేగానీ విషయం చెప్పు. అన్యాయాల లిస్టులోది నెంబర్ వన్ ఏమిటో బయటపెట్టు.

విమల : నేను ఉద్యోగం చేస్తానంటే.. పురుషాకారంతో మీరు వద్దన లేదు?

ఆనందరావు : ఆకారం కాదు విమలా... అహంకారం... పురుషాహంకారం అనాలి.

విమల : నేనేం మాట్లాడాలో... ఎలా మాట్లాడాలో కూడా మీరే చెప్పేస్తే... ఇక నేనెందుకు ఆవేశంగా మాట్లాడబోతే నాలిక కొంచెం తడబడింది.

20. పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేనిమణి - పుట 90

ఆనందరావు : సరేలే... విషయం చెప్పు [21]

భార్యాభర్తల మధ్య ఉండే చిలిపి గొడవలు చాలా సరదాగా ఉంటాయి. నవదంపతులలో ఇటువంటి చిన్న చిన్న చిలిపి గొడవలు నూతనోత్సాహాన్ని కలిగిస్తుంది. భార్య కోపాన్ని గమనించిన ఆనందరావు ఆమె కోపాన్ని తగ్గించడానికి చమత్కారంగా సంభాషణలు పలికిన తీరు సహృదయ పాఠకుడికి ఆకట్టుకుంటుంది.

## 5.3.21 అత్తగారు - కొత్త కోడలు కథలో సంభాషణా శైలి :

ఈ కథలో అత్తా-కోడళ్ళ మధ్య జరిగిన చమత్కార సంభాషణ కథ పట్ల పాఠకునికి ఆకర్షించేటట్లు చేస్తుంది.

అత్తయ్య : నీవా... ఏమిటీ అది..

కోడలు : కళ్ళజోడు లేదా, ఎక్కడ పెట్టారూ.. తెచ్చివ్వనా..?

అత్తయ్య : చదువకోవడానికే తప్ప కళ్ళజోడు అవసరం లేదు. అన్నీ బాగానే కనిపిస్తాయి. ఎందుకలా అనడగుతున్నాను.

కోడలు : మీ అబ్బాయిని వంట నేర్చుకోవాలని నేనే చెప్పాను. ముందుగా ఈ వేళ కూరగాయలు తరగటం ప్రాక్టీసు చేస్తున్నారు.

అత్తయ్య : కూరగాయలు తరగాల్సిన ఖర్మ వాడికేమిటి...?

కోడలు : కూరగాయలు తరగటం కర్మ కాదు.. క్రియ..

అత్తయ్య : కర్తవు నువ్వేనని కూడా తెలుసుగానీ... ఇంట్లో ఇద్దరాడవాళ్ళం ఉన్నాంగా...?

కోడలు : ఒకరికి ఇద్దరున్నాం కదానే మీ అబ్బాయికి వంట నేర్పించే సాహసానికి పూనుకున్నాను. నా ఒక్క దాని వల్లా కాదు... మీరూ ఓ చేయి వేయాల్సిందే![22]

---

21. పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేనిమణి - పుట 157

22. పిచ్చుకగూడు కథాసంపుటి - గోగినేనిమణి - పుట 151

ఈ విధంగా గోగినేని మణి తన కథలలో సంభాషణాశైలిని ప్రదర్శించారు. సంభాషణాశైలి వల్ల రచయిత చెప్పదలచుకున్న విషయాన్ని పాఠకునికి ఆయా పాత్ర ద్వారా చక్కని సన్నివేశాన్ని అల్లి సంభాషణలతో కథ యొక్క వేగాన్ని పెంచడానికి, విషయం సులభంగా అర్థం కావడానికి, వీలు కలుగుతుంది. అందుకే కథలలో సంభాషణా శైలికి అంత ప్రాధాన్యత ఉంటుంది. దీని వలన కథ ఒక దృశ్యరూపకంగా కళ్ళ ఎదుట సజీవ చిత్రంగా దర్శనమిస్తుంది. గోగినేని మణి ఈ శైలిలో సిద్ధహస్తులు అనడానికి ఈమె కథలే తార్కాణాలు.

## 5.4 ఇతివృత్త స్వీకారం :

ఇతివృత్త స్వీకారం విషయమొచ్చేసరికి నేటి కాలపు రచయితలు ఎక్కువమంది సమాజంలో తాము విన్నా, కన్న అంశాలు, వ్యక్తులకు సంబంధించిన విషయాల్నే ఇతివృత్తాలుగా తీసుకుంటారు. అయితే గోగినేని మణి కుటుంబ జీవనానికి సంబంధించిన కథలకు, స్వీకరించిన ఇతివృత్తాలలో మాత్రం ఎంతో వైవిధ్యం కనిపిస్తుంది. వాటి ప్రత్యేకత ఏమిటో కూడా అర్థమౌతుంది. మన దేశంలో కుటుంబ జీవనపరంగా గానీ సమాజ జీవనపరంగా కానీ నేటి ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యల్ని తన కథలకు ముడి సరుకుగా తీసుకున్నారు.

సమాజంలో కొన్ని కుటుంబాలలో అత్తాకోడళ్ళ మధ్య అన్యోన్యత లేక ఎప్పుడు తగవులు పడుతూ ఉంటారు. కానీ గోగినేని మణి గారి కథల్లో "నేను మంచి దానిని కాదు", "అత్తగారు – కొత్త కోడలు" కథలు ఇందుకు భిన్నంగా ఉంటాయి. అత్త కోడలును కన్న కూతురి కంటే ఎక్కువగా చూస్తుంది. భార్యభర్తల మధ్య అన్యోన్య దాంపత్యానికి సూచనగా "విమల – ఆనందరావు", "పేరు మారింది" వంటి కథలు తార్కాణాలుగా ఉన్నాయి.

"పేరు మారింది" కథలో భార్య కోరికను తీర్చడానికి మలివయస్సులో మోకాళ్ల నొప్పుల నెపంతో విహారయాత్ర చేయటం కొత్తగా అనిపిస్తుంది. "వాస్తవం" కథలో వాస్తు మీద నమ్మకంతో దిగులుగా ఉన్న భార్యను భర్త అతడి స్నేహితుడి సహకారంతో సమస్యను పరిష్కరించటం. భార్య మాట విని తల్లిని అనుమానించి, అవమానించిన కొడుకు కథ "అమ్మ మన్నించవూ"లో చివరికి తన తప్పు తెలుసుకుని తల్లిని మన్నించమని కోరడం. ఇంటి పనులు చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చనే ఇతివృత్తంతో "ట్రేడ్ సీక్రెట్ కథ"